## 133 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని వినతి

డీఈకి వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

కొండమల్లేపల్లి, అక్టోబర్4 : మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీ ఇండ్ల పై నుంచి నాంపల్లి మండల కేంద్రానికి వెళ్లే 133 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని కాలనీ వాసులు శుక్రవారం డీఈ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం 133 కేవీ విద్యుత్ వైరు తెగి ఒక ఇంటిపై పడడంతో ఇంట్లో కరెంట్ వైరింగ్‌తో పాటు గృహోపకరణాలు ధ్వంసమై దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగిందని తెలిపారు. అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో లక్ష్మీనారాయణ, వరికుప్పల శ్రీను, తొటపల్లి శ్రీను, జవహర్‌లాల్, దేవుజ నాయక్, తొటపల్లి వెంకటయ్య, శ్రీనివాస్, జంగయ్య, ఉన్నారు.

## మంత్రి సురేఖను బర్తరఫ్ చేయాలి : బీఆర్ఎస్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దస్రూనాయక్, నాయకులు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, సినీ ప్రముఖులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కొండా సురేఖను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ మంత్రి సురేఖ కేటీఆర్ పట్ల నోటికి వచ్చినట్లు మాట్లాడి బురుదజల్లడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి ముసుగులో ఏం మాట్లాడినా చెల్లుబాటు అవుతుందనుకోవడం సరి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రెండు లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ అమలు చేయడం చేతకాక, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే అలా మాట్లాడుతున్నారని విమర్శించారు. కొండా సురేఖ భేషరతుగా కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గుండబోయిన లింగం యాదవ్, పెద్దిశెట్టి సత్యనారాయణ, వరికుప్పల పాండు, తోటపల్లి శ్రీను, రావుల సత్యనారాయణ, పేర్వాల వెంకటయ్య రమావత్ శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలి : ఏడుకొండలు

కట్టంగూర్, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సినీ హీరో నాగార్జున కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు అన్నారు. కట్టంగూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా మంత్రి హోదాలో ఉండి మహిళనని చూడకుండా వ్యక్తి గత జీవితాలపై అవగాహన లేకుండా మాట్లాడం మంచి సంప్రదాయం కాదన్నారు. కేటీఆర్‌కు, నాగార్జున కుటుంబానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సురేఖపై కాంగ్రెస్ అధిష్టానం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు ఆపాలి

- గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు చందూనాయక్

మర్రిగూడ, అక్టోబర్ 4 : ఆరు గ్యారెంటీల అమలు చేయకుండా హైడ్రా డైవర్షన్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతుందని గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మెగావత్ చందూనాయక్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 10నెలలు కావస్తున్నా మహిళలకు బస్సు సౌకర్యం తప్ప ఏ గ్యారంటీ అమలుకు నోచుకోలేదన్నారు. రేషన్‌కార్డులో పేరు లేదని, టెక్నికల్ సమస్యల సాకుతో లక్షల మంది రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ పంగనామాలు పెట్టిందని విమర్శించారు. గ్రామాల్లో పింఛన్, రైతు భరోసా అందక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ డ్రామాలు ఆపి 6 గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my clients 1. Smt. Syeda Atiya Tayyaba, 2. Smt. Syeda Maimoona Tayyaba & 3. Smt. Amatur Rahman Summaiya & 5 others have jointly offered to sell the property forming part of Sy. No. 245 to an extent of Ac. 0.32 gts, Sy. No. 249 to an extent of Ac. 1.29 gts, Sy. No. 250 to an extent of Ac. 0.31 gts, Sy. No. 251 to an extent of Ac. 4.34 gts, Sy. No. 255 to an extent of Ac. 3.00 gts, Sy. No. 253 to an extent of Ac. 5.33 gts, Sy. No. 277 to an extent of Ac. 5.39 gts total adm. Ac. 17.00 gts situated at Mella Duppalapally Road, Nalgonda (V & M), Nalgonda District, T.S. to 1. Mr. Burri Srinivas Reddy S/o. B. Anji Reddy, 2. Mr. Mandadi Venkat Reddy, S/o. Narsimha Reddy, & 3. Mr. Boddupally Sathaiah, S/o. Late. Lingaiah, since the said purchasers failed to pay the balance consideration on or before 06-04-2024. My clients have issued caution notice to the said purchasers to pay the balance consideration by giving (10) days', but they failed to comply the said notice, therefore my clients have cancelled the said agreement of sale dated 27-12-2023, therefore the said agreement of sale is not subsisting.

My clients reliably learnt that the said purchasers are medelling with the said property under the guise of agreement of sale. If anybody he, she or they deal with the said persons they may do so at their own risk.

**MOHAMMED SHUJAUDDIN, Advocate**
#. 16-7-311/2, Opp. Sahifa Masjid, Azampura, Hyd-24.
Ph: 9000007006

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లైంట్ అయిన తురక సైదులు తండ్రి పిచ్చయ్య, నివాసము గడ్డిపల్లి గ్రామము గారు షెడ్యూల్‌లోని ఆస్తిని దాని యజమాని అయిన కనిగిరి వెంకట భాస్కర్ రావు తండ్రి జానకి రామయ్య, నివాసం మిర్యాలగూడ గారి నుండి ఖరీదు చేసి కొంత మొత్తం భయానాగా చెల్లించి విక్రయ అగ్రిమెంటు కూడా పొందియున్నారు. సదరు కనిగిరి వెంకట భాస్కర్ రావు గారికి షెడ్యూల్‌లోని ఆస్తి వారి అమ్మకం దారుడైన గుంజ అనంత రాములు తండ్రి జోజి, నివాసం మిర్యాలగూడ వారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్ 277 of 2008 ద్వారా కొనుగోలు చేసియున్నారు మరియు గుంజ అనంత రాములు గారు ఇట్టి ఆస్తిని వారి యొక్క అమ్మకందారుడైన మలిగిరెడ్డి చలపతిరెడ్డి తండ్రి రంగారెడ్డి, నివాసం నాగిరెడ్డిగూడెం గారి వద్ద నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్ 2238 of 2005 ద్వారా కొనుగోలు చేసి ఉన్నారు. పైన చూపిన దస్తావేజు నెంబర్ 2238 of 2005 గల ఒరిజినల్ దస్తావేజు ఈదులగూడెం నుండి బస్టాండుకు ఆటోలో వెళుచుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినదని తెలియపరిచినాడు. మరియు ఇట్టి ఒరిజినల్ దస్తావేజును ఎక్కడ తాకట్టు పెట్టలేదని, ఎవరి బదిలీ చేయలేదని తెలియపరిచినారు. కావున ఇట్టి క్రయవిక్రయ వ్యవహారంలో దస్తావేజు నెంబర్ 2238 of 2005 ఎక్కడో పడిపోయినది తెలియపరిచినాడు. కావున పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలో తెలియపరచగలరు. గడువు లోపల ఎలాంటి అభ్యంతరాలు రాని యెడల నా క్లైంటు ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు కొనుగోలు వ్యవహారంలో మిగతా డబ్బు చెల్లించి క్రయమగు రిజిస్టర్ దస్తావేజు చేయించుకొనెదరు.

**షెడ్యూల్:-** నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం మిర్యాలగూడ పట్టణంలోని బ్లాక్ నెం. 28 యందలి సుందర్‌నగర్ రెసిడెన్షియల్ ప్రాంతంలోయున్నట్టి నివాస గృహము సర్వే నెం. 671 మున్సిపల్ డోర్ నెంబర్ 28-491/2, యందలి విస్తీర్ణము 145 చదరపు గజములు యున్నట్టి నివాసగృహము **ఇందుకు హద్దులు:- ఉత్తరం:** కానల శ్రీనివాసరావు గారి గృహము, **దక్షిణం:** వసంతచారి గారి గృహము, **తూర్పు:** పోతురాజు గారి గృహము **పడమర:** 21 అడుగుల వెడల్పు గల రోడ్డు.

CH.రఘురామారావు , M. వాగాన నాయక్
అడ్వకేట్స్, మిర్యాలగూడ
సెల్: 9440480362. 9573539809

## హాలియా ఎస్ఐ బదిలీ

హాలియా, అక్టోబర్ 4 : హాలియా ఎస్ఐ సతీశ్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఎనిమిది నెలలుగా హాలియా ఎస్ఐగా కొనసాగిన ఆయన్ను నల్లగొండ ఎస్పీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశిస్తూ మల్టీజోన్ హైదరాబాద్ ఐజీ ఈ నెల 3న ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో కొత్తవారిని ఎస్ఐగా నియమించాల్సి ఉంది.

## దోషికి 11ఏండ్ల జైలు శిక్ష

త్రిపురారం, అక్టోబర్ 4 : మహిళపై లైంగిక దాడి, ఎస్సీ, ఎస్టీ కేసులో వ్యక్తికి 11 సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు త్రిపురారం ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలం ప్రస్తుత మాడ్గులపల్లి మండలంలోని అభంగాపురం గ్రామానికి చెందిన కడియం సుధాకర్ అనే యువకుడు 2016లో అదే గ్రామానికి చెందిన యువతిపై లైంగిక దాడి చేశాడు. దాంతో అతడికి పది సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఒక సంవత్సరం మొత్తం మొత్తం 11 సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. దీనితోపాటు రూ.3వేల జరిమానా నాను విధించారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అడిషనల్ సెక్షన్ జడ్జి ఎన్.రోజారమణి తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలి

- ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా నిలువరించాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 4 : తప్పులకు అవకాశం లేకుండా వానకాలం ధాన్యం పకడ్బందీగా సేకరించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఎస్పీ శరత్ చంద్రతో కలిసి ఆయన శుక్రవారం ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సారి సాగర్ ద్వారా నీటి విడుదల జరిగినందున, గతం కంటే 20వేల ఎకరాల్లో పంట సాగు ఎక్కువ అయిందన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం తీసుకెళ్లే వాహనాలకు స్టిక్కర్ వేయాలని, ఇతర జిల్లాల రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పోలీసులు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేయాలని ఆదేశించారు. సన్న ధాన్యం బస్తాలను రెడ్ కలర్, దొడ్డు ధాన్యం బస్తాలను గ్రీన్ కలర్ సుత్లీతో కుట్టి, సన్న ధాన్యం బస్తాలపై ఎస్ అని రాయాలని చెప్పారు. మిల్లర్లు సైతం సన్న, దొడ్డు ధాన్యం కలుపకుండా మిల్లింగ్ వేర్వేరుగా చేయాలన్నారు. ఎస్పీ శరత్ చంద్ర మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని నిలువరించేందుకు వాడపల్లి, విజయపురి వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ యంత్రాంగాన్ని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారయణ అమిత్, ఆర్డీఓలు శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం హరీశ్, డీఏఓ శ్రవణ్ కుమార్, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, డీఎంఓ చాయాదేవి, డీసీఓ పత్యానాయక్ పాల్గొన్నారు.

### డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పటిష్టంగా నిర్వహించాలి : కలెక్టర్

రామగిరి, అక్టోబర్ 4 : డీఎస్సీ -2024 ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని డైట్‌లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ల పరిశీలనను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిశీలనకు హాజరుకాని అభ్యర్థులకు ఫోన్‌ద్వారా సమాచారం అందించి నిర్ధారించుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు చేయకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఆయన వెంట డీఈఓ భిక్షపతి ఉన్నారు.

**మూడో రోజు 361 మంది అభ్యర్థుల హాజరు**

: డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన మూడోరోజు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్, పీఈటీ విభాగంలో మొత్తం 361 మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలనకు శనివారం ఆఖరు కావడంతో హాజరుకాని మరో 230మంది అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కొనసాగిస్తున్నట్లు సమాచారం

## మానవ శరీరంలో కండ్లు అత్యంత కీలకం : ఎంపీ రఘువీర్ రెడ్డి

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

నిడమనూరు, అక్టోబర్ 4 : మానవ శరీర భాగాల్లో కండ్లు అత్యంత కీలకమని, కంటి సంబంధ రుగ్మతలకు దాతలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామీణ పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. బొక్కమంతల పహాడ్‌లో ప్రవాస భారతీయుడు దివంగత పుట్ట ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులుగా శంకర నేత్రాలయ చెన్నై వైద్యుల సహకారంతో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. కంటి శస్త్ర చికిత్సలకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం సుమారు 70 మందిని చెన్నైకు తరలించాల్సి ఉందని వైద్యులు ఆయనకు వివరించారు. వైద్యచికిత్స కోసం చెన్నై వెళ్లేవారికి రవాణా ఖర్చులు తాను సొంతంగా భరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లభ్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంకతి సత్యం, నాయకులు యడవల్లి నరేందర్ రెడ్డి, చేకూరి వంశీచరణ్, గండికోట యాదగిరి, ముంగి శివమారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, మంజుల శ్రీనివాస్, పగిళ్ల శివ పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం నూతన కమిటీ

నీలగిరి, అక్టోబర్ 4 : తెలంగాణ రాష్ట్ర విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా జి.లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పోలీస్ ఆడిటోరియంలో శుక్రవారం విశ్రాంత పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎండీ హసన్‌అలీ, కోశాధికారిగా టి.భూపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎండీ ఇబ్రహీం, సాదత్ అలీ, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జానయ్య, చెన్నారెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎంఏ గఫార్, సోమిరెడ్డి, ఎండీ యూసుఫ్,లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాజు, వెంకటయ్య, ఎ.శంకర్, బి.సైదులు, కె.సత్యనారాయణరెడ్డి, సభ్యులుగా లింగానాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎన్.నర్సింహారెడ్డి, ప్రభాకర్, యూసుబ్ ఎన్నికయ్యారు. వీరంతా కలిసి గౌరవ అధ్యక్షులుగా ఎండీ నజీరొద్దీన్, డేవిడ్, నారాయణ రెడ్డి, బి.గోపాల్, ముఖ్యసలహాదారులుగా జనార్దన్, మహమూద్‌అలీ, అమర్‌సింగ్‌లను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం నాయకులు జయరాజ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

కేతేపల్లి, అక్టోబర్ 4 : వానకాలం సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎంపీడీఓ బి.శ్రీనివాస్ రావు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మండల పరిషత్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం మొత్తంలో 12 ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దొడ్డురకం, సన్నరకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి బి.పురుషోత్తం, ఎంపీఓ నాగలక్ష్మి, ఏపీఎం యాదమ్మ, పీఏసీఎస్ సీఈఓ వడ్డె నర్సయ్య, ఏఈఓలు బాలరాజు, నాగరాజు పాల్గొన్నారు.

## వర్గీకరణకు అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేయాలి

- ఎంఎస్పీ నేత బకరం శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న బకరం శ్రీనివాస్

నల్లగొండ, అక్టోబర్ 4 : ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆ మాటను తప్పారని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ అన్నారు. నల్లగొండలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ అమలు చేయకుండానే డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాల భర్తీ చేయటం ద్వారా మాదిగలకు 1200 ఉద్యోగాలకు గానూ 200 ఉద్యోగాలు మాత్రమే వస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9న ఉద్యోగాల నియామక పత్రాలు ఇస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో మాదిగలు నల్ల జెండాలతో నిరసన తెలుపాలని అన్నారు. 30 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత సుప్రీం కోర్టు రిజర్వేషన్ చేస్తే దాన్ని స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి దానిని విస్మరించి ఎందుకు డీస్సీ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాడని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రకారం భర్తీ చేయకపోతే ఈ నెల 15 తర్వాత మరోసారి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నేతలు బొజ్జ దేవయ్య, వెంకన్న, బోడ సునీల్, నాగార్జున, ఏడు కొండలు, స్వామి, శ్రీను, నాగరాజు, కమలమ్మ, స్వప్న పాల్గొన్నారు.

## అంధురాలికి చేయూత


అంధురాలికి నిత్యావసర సరుకులను అందిస్తున్న స్థానికులు

వేములపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన నిరుపేద అంధురాలికి అదే గ్రామానికి చెందిన ఎల్లపల్లి వెంకటే శుక్రవారం నిత్యావసర సరుకులు అందించి చేయూతనిచ్చారు. గ్రామానికి చెందిన మెరుగు పున్నమ్మ అంధత్వంతో కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో ఉండగా ఆదుకున్నారు. కార్యక్రమంలో తక్కెళ్లపల్లి శ్యామ్‌కుమార్, మెరుగు విక్రమేందర్‌కుమార్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ బచ్చు వెంకన్న, రాము, ముత్తయ్య పాల్గొన్నారు.

## నేడు తిరుమలగిరికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చి భూమాత కార్యక్రమంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు తిరుమలగిరి(సాగర్)మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న తాధికారులు సర్వే చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండలానికి రానున్నారు. ఉదయం 8.30గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి 11గంటలకు తిరుమలగిరి(సాగర్) మండలం నెల్లికల్ గ్రామానికి చేరుకుంటారు. అక్కడి రైతులు, సంబంధిత అధికారులతో మాట్లాడి అనంతరం నాగార్జునసాగర్‌లోని విజయవిహార్‌కు చేరుకొని అధికారులతో భూమాత పైలెట్ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పర్యటించనున్నారు.

## ఎంజీయూ బీఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

రామగిరి, అక్టోబర్ 4 : మహత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన బీఈడీ సెమిస్టర్, బ్యాక్‌లాగ్ ఫలితాలను శుక్రవారం ఇన్‌చార్జి రిజిస్ట్రార్, సీఓఈ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కంట్రోలర్ లక్ష్మీప్రభతో కలిసి విడుదల చేశారు. 4వ సెమిస్టర్‌లో 92.6 శాతం, 3వ సెమిస్టర్‌లో 79.30 శాతం, 2వ సెమిస్టర్‌లో 84.96 శాతం, 1వ సెమిస్టర్‌లో 77.07 శాతం ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

## జర్నలిజంలో యాదగిరికి ఓయూ డాక్టరేట్

రామగిరి, అక్టోబర్ 4 : బీఆర్ఏ ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న కంభంపాటి యాదగిరికి ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజంలో డాక్టరేట్ ప్రకటించింది. ప్రొఫెసర్ నాగేశ్వర్ పర్యవేక్షణలో ప్రమోషనల్ స్ట్రాటజీస్ ఇన్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఏ కేస్ స్టడీ అనే అంశంపై పరిశోధనకు గానూ డాక్టరేట్ లభించింది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన యాదగిరి ప్రస్తుతం బీఆర్ఏఓయూలోని జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్‌లో విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రజా సంబంధాల కోర్సుల నాణ్యతకు ఆయన ఎంతగానో కృషి చేశారు. ఆయనను ఓపెన్ యూనివర్సిటీ సిబ్బంది అంతటి శ్రీనివాసులు, మహేశ్, శ్రీకాంత్, రేఖ నాయక్ అభినందించారు.

### బైక్ చోరీ కేసులో నిందితుడికి జైలు

నిడమనూరు, అక్టోబర్ 4 : బైక్‌ను దొంగిలించిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడు నెలల జైలు శిక్షను విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కుమారి బీఎస్ఎన్ సుమబాల తీర్పు చెప్పారు. కోర్టు లైజన్ అధికారి షేక్ అలీ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన మేడం ప్రతాప్ ఈ ఏడాది జనవరి 18 న పెద్దవూర మండలం లింగంపల్లి లోని తన అత్తగారింటికి ఫైషన్ బైక్ పై వెళ్లాడు. ఇంటి ముందు బైక్ ఉంచి అత్తగారింట్లో నిద్రించాడు. ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్‌హెచ్ఓ వి.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నరసరావు పేటలోని సంజీవయ్య నగర్ కాలనీకి చెందిన కత్తి రవికుమార్ బైక్‌ను దొంగిలించినట్లు గుర్తించి నిందితుడిపై అభియోగ పత్రాన్ని కోర్టులో సమర్పించారు. శుక్రవారం కేసును విచారించిన జడ్జి, నిందితుడు రవికుమార్ నేరం అంగీకరించడంతో ఏడు నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానాను ఖరారు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఎం.సాధన వాదనలు వినిపించగా ప్రాసిక్యూషన్‌కు కోర్టు కానిస్టేబుల్ డి.రవికుమార్ సహకరించారు.

## పేదల పురోభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 4 : నియోజకవర్గంలోని పేదల పురోభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం 207 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, బసవయ్య, సైదులు, ఇబ్రాయిల్ పాల్గొన్నారు.

## పుల్లెంలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చండూరు, అక్టోబర్ 4 : చండూరు మండలం పుల్లెంల గ్రామం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశించారు. పుల్లెంల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. వెంటనే మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లుతో ఎమ్మెల్యే మాట్లాడారు. దాంతో వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ఈ రామచంద్రయ్య కలిసి పుల్లెంల గ్రామంలో శుక్రవారం పర్యటించారు. కాలనీలో నీటి సమస్యను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి ఎస్సీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వారు పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ సీత యాదయ్య, కార్యదర్శి ప్రభువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

- మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 4 : సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో జర్నలిస్టు చిలుక ప్రవీణ్‌ను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై హాస్పిటల్ సిబ్బంది ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు మంత్రిగా సేవలందించిన జగదీశ్‌రెడ్డిపై హాస్పిటల్ సిబ్బంది చేసిన దాడిని తీవ్రంగా పరిగణించి బాధ్యులైన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారులో సామాన్య ప్రజలు, జర్నలిస్టుల పైనే కాకుండా ప్రజాప్రతినిధులపైనా కూడా దాడులు జరుగుతుండటం చూస్తుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిన విషయం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు కాంగ్రెస్ గూండాల పనే : బీఆర్ఎస్

మర్రిగూడ, సెప్టెంబర్ 4 : రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న వరుస దాడులు కాంగ్రెస్ గుండాల పనేనని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగం గౌడ్ ఆరోపించారు. మర్రిగూడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో జర్నలిస్ట్ శంకర్, ఇప్పుడు చిలుక ప్రవీణ్‌పై దాడుల వెనుక కాంగ్రెస్ పార్టీ హస్తం లేదా అని ప్రశ్నించారు. జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగిస్తూ, వారిని భయభ్రాంతులకు గురిచేయడం అప్రజాస్వామికమన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మినా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకలను తిలకిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 4 : పట్టణంలోని మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో పాటు ఆయన సతీమణి మాధవి హాజరయ్యారు. మహిళలందరూ ఉత్సాహంగా బతుకమ్మను ఆడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం బతుకమ్మలను అందంగా అలంకరించిన మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాయపూడి భవాని, కళాశాల చైర్మన్ ఎండీ మహమ్మద్ అలీ, కళాశాల డైరెక్టర్లు షహలాబూతుల్, వైస్ ప్రిన్సిపాల్ వాణి, మగ్దూమ్, పూజ, భారతి, ఆస్మా, అరుణ పాల్గొన్నారు.

## మహిళలు గౌరవంగా బతుకాలనే ఊరూరా బహుజన బతుకమ్మ

ఊట్కూర్‌లో బతుకమ్మలతో విమలక్క, మహిళలు

శాలిగౌరారం : సమాజంలో మహిళలు గౌరవంగా బతకాలని చైతన్యం తెచ్చేందుకే బహుజన బతుకమ్మ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. ఊరూరా బహుజన బతుకమ్మ వేడకల్లో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని ఊట్కూర్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలను పేర్చి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్సూర్, ప్రభాకర్, రమేశ్, రాకేశ్, సుధాకర్, చెరుకు లక్ష్మి, అన్నెబోయిన సుధాకర్, వేముల రామచంద్రయ్య, మహిళలు పాల్గొన్నారు.

## బావోజీకి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సభావట్ లక్ష్మా బావోజీని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, అక్టోబర్ 4 : చందంపేట మండలంలోని బండమీదితండాకు చెందిన సభావట్ లక్ష్మా బావోజీ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శుక్రవారం సభావట్ లక్ష్మా బావోజీని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రమేశ్, గణేశ్, కుమార్ తదితరులున్నారు.

### నందులాల్ మృతి బాధాకరం

చందంపేట : మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన నేనావత్ నందులాల్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. శుక్రవారం నందులాల్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట లక్ష్మానాయక్, చందునాయక్, మాజీ ఎంపీపీలు జానియాదవ్, పాపానాయక్, హరికృష్ణ, లచ్చిరాంనాయక్, బద్యానాయక్, మహాలక్ష్మయ్య, సోమాణినాయక్, భరత్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడటౌన్, అక్టోబర్4 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఆటో కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బస్టాండ్‌లోకి ఆటోలు ఎక్కడ పడితే అక్కడ ఆపకూడదని, నిర్దేశించిన మధ్య గేట్ ద్వారా మాత్రమే ప్యాసింజర్స్ కోసం ఆటోలు ఆపాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ నాగార్జున, డిపో మేనేజర్ జి.రామోహన్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ భారతీభాయి, అసిస్టెంట్ ఇంజినీర్ యాదగిరి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ జానకీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.